1

# వాక్య భాగం యొక్క పెద్ద సందర్భమును పరిశీలించడము

ఒక వాక్య భాగమును వ్యాఖ్యానించునప్పుడు మనం ఎక్కడినుండి ప్రారంభించాలి? నేపధ్యంనుండి ప్రారంభించాలి. "సందర్భంనుండి వేరుచేయబడిన ఒక వాక్యభాగం అకారణమైనదిగా ఉంటుంది" అన్నది ఒక పాత కాలపు వాడుక. కాబట్టి, వాక్యం యొక్క అర్థమును గ్రహించడంలో అతిప్రాముఖ్యమైన విషయం ఏమిటంటే, "ఒక వాక్యభాగాన్ని దాని సందర్భంలోనే వ్యాఖ్యానించాలి."

ఒక వాక్య భాగమును వ్యాఖ్యానించునప్పుడు అందులోని పదాలను నిర్వచించడములో ప్రారంభించకూడదన్నది ఆ నియమం యొక్క ఫలము. దాని బదులుగా, ఆ వాక్యభాగం యొక్క సందర్భమును గ్రహించాలి. ఈ పాఠములో పెద్ద సందర్భమును పరిశీలించి వాక్యభాగమును ఎలా పరిశోదించాలి అన్న విషయాన్ని నేర్చుకుంటాము.

"పెద్ద లేదా విస్తార సందర్భం" అంటే ఏమిటి?

## బైబిలు మొత్తంగా

మొదటిగా, స్థూలంగ బైబిలు యొక్క సందర్భం ఆధారంగా ప్రతి వచనాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. మనం ఒక వర్ణచిత్రమును పరిశీలించిన రీతిగానే వాక్యమును వ్యాఖ్యానించాలి. ఒక వర్ణ చిత్రమును లేదా ఒక చిత్రములోని పనితనమును చూసినప్పుడు దానిని లోతుగా నిశితంగా పరిశీలిస్తామా? లేదు. మొదటిగా, ఆ చిత్రమును మొత్తంగా చూస్తాము. తరువాత, దాన్ని పరిశీలించునప్పుడు అందులోని వర్ణనలు, కళను చిన్న చిన్న మార్పులు చేసేందుకు వాడబడిన బ్రష్ కూర్పులనే గమనిస్తాము. అలాగే, బైబిలులోని ఒక వాక్యమును అర్థంచేసుకొనునప్పుడు, మొదటిగా బైబిలు మొత్తాన్ని చూసి ఆ వాక్య భాగమునకు ఆ నిర్దిష్ట వాక్యం ఏవిధంగా కూర్పునిస్తుందో చూడాలి.

బైబిలు అనేది దేవుడు అనే ఒక్క రచయితతో వ్రాయబడిన ఒక్క గ్రంథం. ఇందులో ఒకే ఒక్క ప్రాముఖ్య వ్యక్తి ఉన్నాడు, ఆయన యేసు క్రీస్తు. అలాగే ఇది ఒక్క ప్రముఖ కథను యిస్తుంది. ఏదేను వనంలో పాపం వలన మానవుడు దేవునితో కోల్పోయిన సంబంధమును దేవుడు క్రీస్తు ద్వారా ఎలా పునరుద్ధరించాడు అన్నదే ఆ కథ!

వ్యాఖ్యానకర్తల విషయంలో బైబిలు ఏక గ్రంథం అన్న విషయం ఈ విషయాలను తెలియజేస్తుంది (1) మనం వ్యాఖ్యానిస్తున్న వాక్యభాగం బైబిలు యొక్క మొత్తం అంశమైన విమోచనకు ఏవిధంగా సంబంధించియుందో చూడాలి. (2) మనం వ్యాఖ్యానిస్తున్న ఒక వచన భాగమైనా అది బైబిలు యొక్క ప్రధాన సందేశమునకు అనుకూలముగా ఉండాలి.[1] ఉదాహరణకు, దేవుడు ఇస్సాకును తనకు బలిగా ఇవ్వమని అబ్రాహామును కోరాడు (ఆదికాండము 22:1-14). దీన్ని ఆధారం చేసుకొని ఆ పరిపక్వ విద్యార్థి, దేవుడు ఈనాడు

మానవ బలులను కోరుతున్నాడు, అబ్రాహామును కోరిన విధంగానే దేవుడు మనలనూ కోరుతున్నాడని బోధిస్తాడు. అయితే వాక్యమును మొత్తంగా అర్థం చేసుకున్న వ్యక్తి దేవుడు మానవ బలులను అంగీకరించడని బోధిస్తాడు. దేవుడు అబ్రాహాముకు బోధించిన విషయాన్ని గ్రహించి వ్యాఖ్యానిస్తాడు.

## పాత లేదా క్రొత్త నిబంధన

రెండవదిగా, ఒక వాక్య భాగమును వ్యాఖ్యానించునప్పుడు అది పాత నిబంధనలోనిదా లేక క్రొత్త నిబంధనలోనిదా అని గమనించాలి.

బైబిలు ఒక గ్రంథము కానీ, రెండు భాగముల కూర్పు అని పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలు. మానవుడు ఎలా పాపం చేసి పతనం చెందాడు, అట్టి మానవ జాతిని రక్షించుటకు దేవుడు అబ్రాహామును పిలవడం ద్వారా ప్రణాళికలను సిద్ధం చేయడం గురించి పాత నిబంధన చెప్తుంది. అబ్రాహాము సంతతి నుండి మెస్సీయాను తీసుకురావడానికి వారిని సిద్ధపర్చడం గురించి ఇది చెప్తుంది. పాత నిబంధన ఇశ్రాయేలీయులను గురించి, వారికి వ్రాయబడింది వాగ్దానం చేయబడిన మెస్సీయా ఎలా వచ్చాడన్న విషయాన్ని క్రొత్త నిబంధన చెప్తుంది. ఆయన జీవితం, మరణం, పునరుత్థానం మరియు ఆరోహణములను గురించి ఇది చెప్తుంది. ఆయన తన సంఘాన్ని ఎలా స్థాపించాడు, దానినుండి ఆయన ఏమి ఆశిస్తున్నాడు మరియు ఆయన మరలా వచ్చి తన వారిని రక్షిస్తాడన్న వాగ్దానములు ఇందులో కనబడతాయి. క్రీస్తు విశ్వాసులకు క్రొత్త నిబంధన వ్రాయబడింది.

మనం వ్యాఖ్యానిస్తున్న వాక్యభాగం ఏ నిబంధనలో ఉందో దాని ఉద్దేశం, అంతమునకు ఇది ఏ విధంగా సంబంధించియుందో చూడాలి. లేఖనములను అన్వయించునప్పుడు, పాత నిబంధన ఆజ్ఞ లేదా మాదిరి ఈ నాటి క్రైస్తవులకూ వర్తిస్తుందన్న భావనను మనం విడనాడాలి. పాత నిబంధన, ధర్మశాస్త్రం కొట్టివేయబడిందని, క్రీస్తు యొక్క సందేశమును ఈనాటి క్రైస్తవులు గైకొనాలని క్రొత్త నిబంధన బోధిస్తుంది (చూడు గలతీయులకు 3:24, 25; ఎఫెసీయులకు 2:15; హెబ్రీయులకు 1:1, 2; 8:13).[2]

## సాహిత్య రకాలు

మూడవదిగా, బైబిలులో విభిన్న రకాల సాహిత్య శైలి మనకు కనబడుతుంది. ఇవి ఒకదానికొకటి విభిన్నంగా ఉంటాయి,[3] కాబట్టి పాత లేదా క్రొత్త నబంధనలలో ఏ శైనిలి మనం వ్యాఖ్యానిస్తున్నామో చూడాలి. పాత నిబంధనలో ధర్మశాస్త్రం, చరిత్ర, పద్యభాగం, జ్ఞాన సాహిత్య మరియు ప్రవచనాలు కనబడతాయి. క్రొత్త నిబంధనలో సువార్తలు లేదా జీవిత చరిత్రలు, చరిత్ర (అపొస్తులుల కార్యములు); పత్రికలు; మరియు ప్రవచన గ్రంథమైన ప్రకటన ఉంటాయి.

విభిన్న రకాల సాహిత్యమును ఒకే రకముగా వ్యాఖ్యానించలేము. కాబట్టి ఈ తారతమ్యములు ప్రాముఖ్యమైనవి. ప్రతి ధర్మశాస్త్రంలో వలె, ప్రతి వాక్యభాగమును ఏకరీతిగా చూడకూడదు.

## పుస్తకముల సంగ్రహం

నాల్గవదిగా, ఒక వాక్యభాగం యొక్క దీర్ఘ సందర్భంలో బైబిలు మరో పుస్తకం కూడ ఉండవచ్చు. క్రొత్త నిబంధనలో ఒక గ్రంథకర్త చేత, ఒకే గుంపునకు వ్రాయబడిన ఏదేని రెండు పత్రికలలో ఒక దానిని ధ్యానిస్తున్నప్పుడు, ఒక వాక్యభాగమును వ్యాఖ్యానించునప్పుడు మిగిలిన మరో పుస్తకమును కూడా పరిశీలించాలి. ఉదాహరణకు, లూకా మరియు అపొస్తలుల కార్యములు, 1 మరియు 2 కొరింథీ పత్రికలు, 1 మరియు 2 థెస్సలొనీక పత్రికలు, 1 మరియు 2 తిమోతి పత్రికలు – పాత నిబంధనలో మొదటి ఐదు పుస్తకములు, పంచ గ్రంథములు ఒక్క గ్రంథకర్తచేత, మోషే చేత వ్రాయబడ్డాయి. కాబట్టి వీటిలో ఏదేని ఒక వాక్యభాగమును వ్యాఖ్యానించునప్పుడు మొత్తం ఐదు గ్రంథాలు దాని దీర్ఘసందర్భం ఉంటాయి.

అలాగే, పాత నిబంధనలోని చారిత్రక పుస్తకములకు సందర్భం ఆ గ్రంథమునకే పరిమితమైయుండదు. కొన్ని సందర్భాలలో – 1 మరియు 2 సమూయేలు, 1 మరియు 2 రాజులు, 1 మరియు 2 దినవృత్తాంతములు నిజానికి ఒకే పుస్తకము – అలాగే మరో విధంగా చూస్తే, యెహోషువా, న్యాయాధిపతులు, సమూయేలు గ్రంథములును ఒకే కూర్పుగా చూడవచ్చు. (హెబ్రీ బైబిలులో అవి "ప్రాచీన ప్రవక్తల గ్రంథములుగా" పిలువబడుతున్నాయి.) ఈ గ్రంథములలో పూర్వ విషయములున్నాగాని ఇది ముగించబడిన అంశమును గురించినవి – అవి దాదాపు క్రీ.పూ 6వ శతాబ్దానివి. "ఈ పుస్తకముల సమాహారమునకు ఏదయినా ఒక సూత్రం లేదా విషయం ఉందా?" అని అలాగే, "ఇందులో మొత్తం అంశం ఏది?" అని మనం ప్రశ్నిస్తే; అది కనానులో ప్రవేశించడంలో ఆరంభమై, బబులోను చెరతో ముగుస్తున్నాయి. "ఇశ్రాయేలు ప్రవేశించడం నుండి కొనిపోవడం వరకుగల చరిత్ర అని వీటిని పిలువవచ్చు." ఈ విషయాన్ని మనం గమనించగలిగితే అవి బోధించడానికి, ఒక పాఠముగా ఉంటాయి: ఒక వేళ ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్రమును గైకొనుంటే; వారు ఆ దేశములో నివసించగలిగేవారు. కానీ ఇశ్రాయేలు ధర్మశాస్త్రమును తిరస్కరించింది; కాబట్టి ఆ ప్రజలు అక్కడినుండి తరిమియబడ్డారు. వీటిలోని ఏ వాక్య భాగమునైనా మనం ధ్యానించునప్పుడు చర్చనీయాంశం యొక్క మొత్తం సందర్భంతో మనం గ్రహించాలి.

## ఒక్కొక్క పుస్తకం

చివరదిగా, అన్నిటికంటే ముఖ్యముగా, మనం చూడదగ్గ సుదీర్ఘ సందర్భం ఏమంటే, మనం వ్యాఖ్యానిస్తున్న వాక్యభాగం పేర్కొనబడ్డ పుస్తకము. ఒక విధంగా బైబిలు ఒక్క గ్రంథమే అయితే ఇందులో రెండు భాగాలు ఉన్నట్లుగానే ఇది 66 పుస్తకముల సమాహారము. దాదాపు నలభైమంది గ్రంథకర్తలు 1,500 సంవత్సరాల కాలంలో వ్రాయబడిన ఒక్క గ్రంథం ఇది. ప్రతి గ్రంథకర్త కూడ పరిశుద్ధాత్మచేత దైవావేశితుడయినాగాని, ప్రతి ఒక్కరూ నిర్దిష్ట చారిత్రక పరిస్థితులలో నిర్దిష్ట ఉద్దేశాలతో వ్రాశారు.[4] కాబట్టి ప్రతి పుస్తకమును కూడా మనం వ్యాఖ్యానించాలంటే అది వ్రాయబడిన చారిత్రక పరిస్థితి. గ్రంథకర్త ఉద్దేశం మరియు మొదటి పాఠకుల పరిస్థితిని బట్టి వ్యాఖ్యానించాలి.

ఈ లక్ష్యమును మనం చేరుకోవాలంటే, ఆ నిర్దిష్ట పుస్తకమును మొత్తంగా గ్రహించి, మొదటి పాఠకులకు అది ఇస్తున్న సందేశమును గ్రహించాలి. ఆ పుస్తకమును స్థూలంగా

గ్రహించిన తరువాత, అప్పుడు మనం వ్యాఖ్యానించబోయే వాక్యభాగమును పరిశీలించి, అది ఆ గ్రంథ సందేశమునకు ఏవిధంగా సంబంధించియుందో చూడాలి.

**అడగదగిన ప్రశ్నలు**

పుస్తకమును స్థూలంగా గ్రహించాలంటే, ఈ క్రింది ప్రశ్నలను మనం వేసుకోవాలి:

1. **గ్రంథకర్త:** ఎవరు వ్రాశారు?

2. **కాలం:** ఇది ఎప్పుడు వ్రాయబడింది?

3. **గ్రహీతలు:** ఇది ఎవరికి వ్రాయబడింది?

4. **స్థలం:** దీనిని గ్రంథకర్త ఎక్కడినుండి వ్రాశాడు? దీనిని మొదట చదివినప్పుడు గ్రహితులు ఎక్కడ ఉన్నారు లేక మొదటి పాఠకులు ఎక్కడనున్నారు?

5. **చరిత్ర:** ఈ పుస్తకంలోని సంఘటనలు ఎప్పుడు, ఎలా పొందుపరచబడ్డాయి? పుస్తకం వ్రాయబడినప్పుడు అప్పటి చారిత్రక పరిస్థితులు ఎలా ఉన్నాయి? పుస్తకం వ్రాయబడిన సందర్భం ఏమిటి?

6. **సాహిత్యశైలి:** పుస్తకంలో కనబడే సాహిత్యశైలి ఎలా ఉంది?

7. **ఉద్దేశం, లక్ష్యం:** ప్రాముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే, "ఎందుకు పుస్తకం వ్రాయబ డింది?" గ్రంథకర్త మనసులోనున్న ఉద్దేశం ఏమిటి? అతడు ఏం సాధించాలనుకున్నాడు? అతడి లక్ష్యం ఏమిటి? పుస్తకం యొక్క ఉద్దేశం గురించిన గ్రహింపు లేకుండా మనం ఏ వాక్యభాగమునూ వ్యాఖ్యానించకూడదు.

8. **సందేశం, చర్చనీయాంశం:** సందేశం కూడ ఉద్దేశం వంటిదే. ఇది పుస్తకం యొక్క ముఖ్యాంశం. కొన్ని సందర్భాలలో రెండూ ఒక విధంగానే ఉంటాయి కానీ, అనేక సందర్భాలలో ఇవి రెండూ విభిన్నంగా ఉంటాయి. గ్రంథకర్త ఏం సాధించాలనుకున్నాడు అన్నది లక్ష్యంకాగ, దాన్ని అతడు ఎలా సాధించాలనుకున్నాడు అన్నది అంశం, సందేశం లేదా ముఖ్యాంశము![5]

9. **సంక్షిప్త వర్ణన:** పుస్తకంలోని విషయాలను ఏ విధంగా సంక్షిప్తంగా వర్ణించారు? వాటి నిర్మాణం ఎలా ఉంది? ఒక పుస్తకమును సంక్షిప్త వర్ణన ద్వారా ఆ పుస్తకం ఏం చెబుతుందో గ్రహించడం సులువవుతుంది. అలాగే దాని సందేశమును కూడా తెలియజేస్తుంది.

ఈ ప్రశ్నలన్నీ ఇదే విధంగా అన్ని పుస్తకములకు వర్తించవు. కొన్ని పుస్తకములు అగమ్యముగా ఉంటాయి. మరికొన్ని వ్రాయబడడానికి ఎంతో కాలం పట్టింది (కీర్తన మరియు సామెతలు) మరికొన్ని సంక్షిప్తంగా వర్ణించుటకు సవాలుగా ఉంటాయి. మరికొన్నింటి విషయంలో దాని కాలమును నిర్దిష్టంగా చెప్పడం వీలు ఉండదు. అలాగే గ్రహీతలు లేదా చారిత్రక స్థితిగతులను తెలుసుకోవడం దాదాపు అసాధ్యంగా ఉంటుంది. అయితే, ఆ పుస్తకం గురించిన ఉద్దేశం లేదా సందేశమును గురించి ఒక ముగింపునకు రాగలము. అయితే, పుస్తకం వ్రాయబడిన నేపథ్యం గురించి తెలుసుకొనుటకు మనం చేసే ప్రయత్నం, అందులోని వాక్యభాగమును వ్యాఖ్యానించుటకు మనకు ఉపకరిస్తుంది.

**వ్యాఖ్యానించడములో ప్రాథమిక విషయాలను ఉపయోగించడం:
మూడు ఉదాహరణలు**

పుస్తకమును మొత్తంగా గ్రహించడం అనేది మన వ్యాఖ్యానమును ఎలా ప్రభావితంచేస్తుంది అన్న విషయాన్ని చూచించుటకు పాత మరియు క్రొత్త నిబంధనల నుండి మూడు ఉదాహరణలను చూద్దాము. పుస్తకాన్ని ఎవరు వ్రాశారు, ఎప్పుడు, ఎందుకు, ఎవరికి వ్రాశారు అన్న విషయాలను తెలుసుకోవడం ద్వారా పుస్తకంలోని ఏ వాక్య భాగమునైనా అర్థం చేసుకోవచ్చునని ఈ మూడు ఉదాహరణల ద్వారా మనం గ్రహించగలము.

*ప్రకటన గ్రంథము.* ఆఖరి గ్రంథముతో మనం ప్రారంభించుదాము. బైబిలు గ్రంథంలోని ఏ పుస్తకములో పరస్పర విరుద్ధ వ్యాఖ్యానములకు తావు ఇయ్యదు. ఈ పరిచయాల విషయాలను జాగ్రత్తగా పరిశీలించడంవలన వ్యాఖ్యాన అవకాశాలు సన్నగిల్లిపోతాయా?

శ్రమనొందుచున్న, హింసింపబడుతున్న సంఘం గురించి దానికే వ్రాయబడిన గ్రంథం ప్రకటన గ్రంథము. అందులోని సందేశమును బట్టి చూస్తే, అది సంఘమునకు ఆదరణ మరియు నిరీక్షణను ఇయ్యడానికి వ్రాయబడింది. ఈ సత్యములో గుర్తించదగ్గది ఏమిటి? ఇది మొదటి శతాబ్దపు క్రైస్తవులకు సందేశాన్నిస్తుంది. ఈ గ్రంథములో వ్రాయబడిన వాటిని గ్రహించి, వాటికి లోబడి, వాటిని గైకొనుటకు వారు ఆజ్ఞాపింపబడ్డారు. "సమయము సమీపించినది గనుక ఈ ప్రవచన వాక్యములు చదువువాడును, వాటిని విని ఇందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు" అని ప్రకటన 1:3 తెలియజేస్తుంది. అలాగే "ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను. ఈ గ్రంథంములోని ప్రవచన వాక్యములను గైకొనువాడు ధన్యుడు" అని ప్రకటన 22:7 చెప్తుంది.

ఈ సత్యములు వ్యాఖ్యానములకు ఎలా సంబంధించియున్నాయి? *యిక ఈ అర్థాన్ని యిస్తున్నాయి: పుస్తకంలో చేయబడిన ఏ వ్యాఖ్యానమైనా మొదటి గ్రహీతలకు సరైన అర్థాన్నివ్వకపోతే, అది సరైన వ్యాఖ్యానం కాదు.*

మొదటి పాఠకులను గురించి మరియు వారు ఈ గ్రంథమునకు ఎలా ప్రతిస్పందించి యుంటారో అన్న తలంపుతో వ్యాఖ్యానం యొక్క పరిధిని మనం నియమించవచ్చు: మొదటి పాఠకులు అనగా హింసింపబడిన క్రైస్తవులు దీనిని అర్థంచేసుకొని యుంటే, వారు చదివిన దానికి విధేయులైయుండే విధంగా మన వ్యాఖ్యానం ఉండాలి.

*ప్రసంగి గ్రంథము.* తరువాతదిగా ప్రసంగి గ్రంథమును పరిశీలించుదాము. పాత నిబంధనలో పద్యభాగ విభాగంలో ఈ గ్రంథం మనకు కనబడతుంది. ఇది జ్ఞానసాహిత్యమునకు కూడ చెందియుంది. జీవితంలోని శూన్యతను – వ్యర్థమును, నిరర్థకమును వివరించడమే ఈ గ్రంథ ఉద్దేశం. "వ్యర్థము వ్యర్థమని ప్రసంగి చెప్పుచున్నాడు. వ్యర్థము వ్యర్థము సమస్తము వ్యర్థము" అని గ్రంథకర్త ప్రారంభిస్తున్నాడు (ప్రసంగి 1:2). తరువాతదిగా మనుష్యులు తమ జీవితములోకష్టపడేది అంతయూ వ్యర్థమునకే అని అతడు చెప్తున్నాడు (చూడు 1:17; 2:11, 17, 19, 21, 23, 26; 3:19; 4:4, 7, 16; 6:2; 7:6). గ్రంథకర్త తన వాదనను చెప్తూ ఈ జీవితం సూర్యుని క్రింద ఉన్నది (చూడు ఉదాహరణకు 6:12) – అనగా దేవునికి దూరంగా ఉన్నదని చెప్తున్నాడు. సూర్యుని క్రింద ఉండి ఈ లోకం మరియు మన జీవితమును చూస్తే అది స్వల్పమైనది, అర్థరహితమైనదిగా కనబడుతుంది. ఈ గ్రంథం యొక్క కూర్పు యొక్క ఫలితం గ్రంథం చివరిలో కనబడుతుంది. "ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే.

దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను. మానవకోటికి ఇదియే విధి, ..." (ప్రసంగి 2:13, 14; KJV).

ఈ గ్రంథం యొక్క ఉద్దేశం, సందేశం ఎంతో స్పష్టముగా కనబడుతుంది. గ్రంథంలోని ప్రతిదీ గ్రంథ ఉద్దేశమునకు అనుకూలముగా వ్యాఖ్యానించబడాలి. అప్పుడు వాక్య భాగము దాని నేపథ్యము నుండి వేరుచేయబడకూడదు. వేరుచేసి దాని అర్థం మరొకటి అని నిరూపించే ప్రయత్నం కూడదు. ఉదాహరణకు, "చచ్చినవారు ఏమియు ఎరుగరు" అని ప్రసంగి 9:5లో చెప్పబడింది. అంటే చనిపోయిన వారి ఆత్మ ఉనికిలో ఉండదా? లేక తీర్పు దినం వరకు ఆ ఆత్మ చలించకుండాయుంటుందా? కాదు. గ్రంథకర్త ఈ జీవితము సూర్యుని క్రింద జీవితముగా వర్ణిస్తున్నాడు కాబట్టి జీవితము దేవున్ని ఎరుగని జీవితముగా ఉంది. ఈ లోక పరంగా ఒక నిర్జీవ దేహమును చేస్తే, చనిపోయినవారి గురించి బైబిలు ఏమి బోధిస్తుందో మనకు తెలుసు కాబట్టి ఈ వాక్యం సరైన అర్థంలో లేదని మనం అనుకుంటాము. కాబట్టి ప్రసంగి గ్రంథమును ఆధారం చేసుకుని "ఆత్మలు మరణిస్తాయన్న" క్రొత్త సిద్ధాంతమును మనం ప్రతిపాదించకూడదు. అలాగే ఆ గ్రంథం నేర్పించే పాఠం గాకుండా, ఒక్క గ్రంథం ఆధారంగా ఏ క్రొత్త సిద్ధాంతమును ప్రతిపాదించకూడదు.

*ఆదికాండము.* పాత నిబంధనలోని మొదటి గ్రంథమైన ఆదికాండ గ్రంథముతో ముగించకుందాము. ఆదికాండ గ్రంథమునకు పరిచయం వ్రాయబడవలసివస్తే, ఎవరు వ్రాశారు, ఎప్పుడు వ్రాయబడింది వంటి ఇతరత్రా సమాచారం ఇందులో చేర్చుతాము. అయితే అడుగదగిన మరో ప్రాముఖ్య ప్రశ్న ఏమిటంటే, "ఇది ఎందుకు వ్రాయబడింది?" లేదా "దీని ముఖ్య ఉద్దేశం ఏమిటి?" దీని ప్రాథమిక సందేశమును, దీనిని మొదటి పాఠకులు ఎలా గ్రహించారన్నది మనం గుర్తించాలి.

కానీ, లెక్క ప్రకారం ఈనాటి క్రైస్తవులు ఆదికాండ గ్రంథమును చదువునప్పుడు ఈ విషయాలను పట్టించుకోరు. వారు విశ్వాసపు ఉదాహరణల నిమిత్తం దానిని చదువుతారు. ఆదికాండములో ఈ ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి (చూడు హెబ్రీయులకు 11). కానీ ఈ గ్రంథములో విశ్వాసమునకు గొప్ప ఉదాహరణగానున్న అబ్రాహాము తప్పు చేసిన వానిగా కనబడుతున్నాడు. కొన్ని సందర్భాలలో అతడు విశ్వాసహీనునిగా ఉన్నాడు. దీన్నిబట్టి మనకు ఉదాహరణలు ఇవ్వడం ఈ గ్రంథ ఉద్దేశం అన్న భావన ప్రశ్నార్థకంగా ఉంటుంది.

ఈ రోజున ఆదికాండము గ్రంథమును ఎలా చేస్తున్నాం అన్నదాంట్లో వ్యాఖ్యానంలోని తప్పు ఒకటి కనబడుతుంది. ఆదికాండంలోని మొదటి రెండు అధ్యాయాలను వివరించునప్పుడు. ఆదికాండం 1 మాత్రమే సృష్టారంభమునకు మూలమైనవని, పరిణామక్రమ వాదము తప్పు అని నిరూపించుటకే ప్రయత్నిస్తుంటాము ఇటువంటి పని వ్యాఖ్యానంలో మంచిదేనా?

పరిణామక్రమ వాదము గురించి చర్చించునప్పుడు మనం ఆదికాండము 1 మరియు 2 అధ్యాయయాలను తప్పనిసరిగా చూస్తాము. అలాగాక ఈ వాక్యభాగమును అర్థంచేసుకోవడం మరియు వ్యాఖ్యానించడం మన ప్రాథమిక ఉద్దేశం అయినప్పుడు పరిణామక్రమ వాదమును పడగొట్టడం అవసరమా లేదా అని పరిశీలించుకోవాలి. అన్నిటికంటే ముఖ్యముగా గ్రంథం యొక్క మొదటి పాఠకులు పరిణామ క్రమ వాక్యమును నమ్మరా? మనకు తెలుసు వారికది తెలియదు. ప్రాచీన కాలంలోని వారందరూ సృష్టారంభము వెనుక అతీత శక్తులున్నాయనే నమ్మేవారు.

అయితే ఆదికాండము 1 మరియు 2 వాక్య అధ్యాయాలను వ్రాయునప్పుడు గ్రంథకర్త యొక్క ఉద్దేశం సృష్ట్యారంభము అనేది మానవాతీత శక్తియని లేదా ఆ ఊహను కొట్టివేయడం కాదు గాని, అది హెబ్రీ ప్రజలు నమ్మినట్లు దేవతలు దాన్ని చేశారన్న దానికి భిన్నంగా యెహోవా దేవుని సృష్టి ఇది అని నిరూపించడమే!

సృష్ట్యారంభమును గురించి అసలు కథను ఆదికాండము 1 మరియు 2 అధ్యాయాలు అందిస్తున్నాయి. వీటిని మనం అధ్యయనం చేయాల్సిందే ఎందుకంటే పరిణామక్రమ వాదమువంటి అసత్య వాదములు మనం ఎదుర్కొంటాము కాబట్టి! ఆదికాండము 1, 2 అధ్యాయాలకు మొదటి పాఠకులు అర్థంచేసుకున్న రీతిలో అర్థంచేసుకోవాలంటే, మనం పరిణామవాద క్రమాన్ని పట్టించుకోనక్కర్లేదు. అయితే "గ్రంథం యొక్క ఉద్దేశముతో పోల్చితే, ఈ వాక్య భాగం యొక్క ఉద్దేశం ఏమిటి?" అని మనం చూడాలి.

గ్రంథం యొక్క మొత్తం ఉద్దేశం ఏమిటి? ఆదికాండము 12:1–3లోని అబ్రాహాము పిలుపు, అతడితో దేవుడు చేసిన నిబంధన గ్రంథ ఉద్దేశమునకు ఆధారాన్నిస్తున్నాయి. దానికి ముందు చెప్పబడినవి పాపం అనే సమస్యను వివరిస్తున్నాయి. ఈ పిలుపులో మనకు ఆ సమస్యకు సమాధానం దొరుకుతుంది – అబాహాము ద్వారా సమస్త ప్రజలు ఆశీర్వదించబడుతున్నారు. మిగిలిన గ్రంథము అబ్రాహాము సంతానం గురించి చెప్తుంది – వారు ఎలా వచ్చారు ఎలా జీవించారు, ఎలా వృద్ధి చెందారు. అబ్రాహాము ద్వారా వాగ్దానం ఎలా నెరవేర్చబడుతుందో మిగిలిన గ్రంథం వివరిస్తుంది. కాబట్టి ఆదికాండము యొక్క సందేశం ఏమంటే, పాపం అనే సమస్యకు అబ్రాహాము పిలుపు మరియు అతడి సంతానం ద్వారా దేవుడిచ్చిన పరిస్కారం. అయితే, ఈ కథకు మానవుడు ఎలా ఉనికిలోకి వచ్చాడు. అతడు దేవునికి ఎలా సంబంధించియున్నాడో అన్న విషయాలను చెప్తూ ఆదికాండము 1 మరియు 2 అధ్యాయాలు సందర్భాన్ని యిస్తున్నాయి.

ఆదికాండము యొక్క మొత్తం సందేశం వ్యాఖ్యాన సూచనలు కొన్ని చేస్తుంది. ఉదాహరణకు, యోసేపు కథ అంతటిలో అతి ముఖ్యమైన అంశం సుందరంగా ఉంటే యోసేపు వ్యక్తిత్వం కాదుగాని యోసేపు ద్వారా యాకోబు కుమారుడు (ఇశ్రాయేలీయులు) సజీవులైయుండము. యోసేపు కథలోని ఏ విషయానైనా వ్యాఖ్యానించునప్పుడు ఈ సత్యం మరుగుచేయబడకూడదు.

ఒక బైబిలు పుస్తకం ఏమి చెప్తుందో మనం ఎలా గ్రహించవచ్చు? *మొదటిగా ఆ గ్రంథం ముత్తాన్ని ఒకేసారి చదవాలి.* ఒక గ్రంథాన్ని మొత్తంగా ఒకేసారి చదవడం వలన అనేక సందర్భాలలో దాన్ని మొదటి పాఠకులు ఎలా అర్థం చేసుకున్నారో మనమూ అలానే గ్రహించగలము. దానిని మొత్తంగా చదవడం వలన వారికి వలనే గ్రంథకర్త ఉద్దేశాన్ని దానిని అతడు ఎలా నెరవేర్చగలిగాడు అన్న విషయాన్ని గ్రహించవచ్చు.

ఒక గ్రంథం గురించి మనకు అందుబాటులోనున్న సహాయ వనరుల ద్వారా పరిచయ ప్రశ్నలకు సమాధానాలను ఇవ్వడం ద్వారా గ్రంథాన్ని గురించిన సమాచారాన్ని గ్రహించవచ్చు. అయితే, గ్రంథాన్ని మనకు మనమే స్వయంగా పూర్తిగా ఒకేసారి చదవడంద్వారా గ్రంథం మొత్తంగా ఏమి చెప్తుందోనన్న నిర్ణయానికి రావడం ద్వారా గ్రంథాన్ని గురించి మన స్వంత ముక్తాయింపును ఇవ్వడం ద్వారా మరింత సంగ్రహింపును సాధించవచ్చు. గ్రంథకర్త ఏ సందేశం యిస్తున్నాడు, దాని మొదటి పాఠకులు గ్రహించిన సందేశం ఏమిటి వంటి

విషయాలను చూడడం ద్వారా గ్రంథం యొక్క ఉద్దేశం, అంశం, సందేశమును మనం గ్రహించవచ్చు. మనం దీన్ని చదవుచుండగా, మనకు మనమే కొన్ని ముక్తాయింపులకు రావచ్చు. తరువాత మనం ఇతర వనరులు, సహాయ సామాగ్రిని ఆశ్రయించవచ్చు.

గ్రంథం యొక్క ముఖ్య ఉద్దేశం, అంశం, గ్రంథ సందేశం గురించి మన సొంత ముగింపులకు వచ్చిన తరువాత, అప్పుడు మనం వ్యాఖ్యానించే వాక్యభాగమును గ్రంథ సందేశపు వెలుగులో వ్యాఖ్యానించాలి. అయితే గుర్తుంచుకోదగిన ఒక ముఖ్యమైన నియమం ఏమంటే, *బైబిలులోని ఏ గ్రంథకర్త కూడా ఆ గ్రంథపు ప్రాథమిక సందేశానికి విరుద్ధంగా లేదా ఆ గ్రంథపు ఉద్దేశానికి విరుద్ధంగా ఏమియు చెప్పడు.*

సూచనలు

[1]తరువాత లేఖనములను అన్వయించడంలో భాగంగా ఈ అంశమును వివరంగా చర్చించవచ్చు. [2]పాత నిబంధన కొట్టివేయబడింది అంటే అందులోని చట్టాలు ఈనాటి ప్రజలకు అన్వయించబడవు అని అర్థము. (ఇందులోని కొన్ని క్రొత్త నిబంధనలో మరలా చెప్పబడినా గాని) అయినప్పటికి, ఈనాటి క్రైస్తవులకు పాత నిబంధన అనేక విధములుగా ఉపయోగపడుతుంది (చూడు 2 తిమోతి 3:16, 17; 1 కొరింథీయులకు 10:11; రోమీయులకు 15:4). [3]విభిన్న రకముల వాక్యభాగములను ఎలా వ్యాఖ్యానించాలన్న విషయం ఈ గ్రంథం చివరిలో చర్చించబడింది. [4]కీర్తనలు, సామెతలు వంటి పుస్తకములు విభిన్న గ్రంథకర్తల చేత వ్రాయబడ్డాయి. అయితే, కీర్తనలు, సామెతలకు కూడ మొత్తం ఉద్దేశం, అంశమును చెప్పవచ్చు. [5]ఉదాహరణకు, తన పాఠకులు తప్పిపోకుండా చూడడం హెబ్రీ గ్రంథకర్త లేదా హెబ్రీ గ్రంథ ఉద్దేశం. దీని ముఖ్యాంశం “శ్రేష్ఠత” క్రైస్తవ్యములో ఉన్నదంతయు పాత నిబంధనలోని అన్నిటికంటే శ్రేష్ఠమైనది. క్రీస్తు మరియు ఆయన ధర్మం యొక్క శ్రేష్ఠతను గుర్తు చేస్తూ తన పాఠకులు తప్పిపోకుండా గ్రంథకర్త చూస్తున్నాడు.